# తప్పక ఓటేస్తాం

పల్లవి : ఒట్టు వేసుకుందాం - మనం ఒట్టు వేసుకుందాం
తప్పకుండ ఓటు వేయ - ఒట్టు వేసుకుందాం ..ఒట్టు..

చరణం: నోటు ఇస్తే విసిరేస్తాం - మందు ఇస్తే ఛీకొడతాం
డిపాజిట్లు లేకుండా - వారిని ఓడిస్తాం ..నోటు..
..ఒట్టు..

చరణం: ఓటు వేయడానికెందుకంత నీరసం
ఓటు వేయడమే దేశానికి అవసరం ..ఓటు వేయడానికెందుకంత..
హే .. ఓటంటే నోటు మందు కాదన్నా
ఈ ఓటేగా మన భవితకు నిచ్చెనా ... నిచ్చెనా ... ..ఒట్టు..

చరణం: చీర ఇస్తే చింపేస్తాం - చీపురు తిరగేస్తాం
మంచికి ఓటేసి మరి - చెడును ఓడిస్తాం .చీర..
..ఒట్టు..

చరణం: ఓటు వేయడానికెందుకంట కులం మతం
మంచి వ్యక్తి అయితే చాలు కదా సమ్మతం ..ఓటు వేయడానికెందుకంట..
హే .. ఓటు కొరకు బంధు ప్రీతి వద్దన్నా
ఈ ఓటుతోనే తలరాతలు మార్చన్నా ... మార్చన్నా ... ..ఒట్టు..

( ఇది **'గబ్బర్ సింగ్'** చిత్రం నందలి 'మందు బాబులం మేము' అనే పాటకు పేరడీ )

**రచన**
**వి.నాగమూర్తి**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com